TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 207 | సోమవారం 20-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## 'వందేమాతరం' గేయాన్ని అవమానిస్తే..

## మూడేళ్ల జైలు!



2లో

- 'వందేమాతరం' అవమానిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష ప్రతిపాదన
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్రం
- రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 1971 జాతీయ గౌరవ చట్టంలో 'వందేమాతరం'ను చేర్చనున్న ప్రభుత్వం
- 'జన గణ మన'తో సమాన హోదా కల్పించడమే బిల్లు లక్ష్యం
- 'వందేమాతరం' రచయిత బంకించంద్ర ఛటర్జీ; 'ఆనంద్ మఠ్' నవలలో తొలిసారి ప్రచురితం

## ఫిఫా ప్రపంచకప్ ఫైనల్..

### కేరళ, మణిపూర్ పాఠశాలలకు సెలవు



2లో

- ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా కేరళ, మణిపూర్‌లో విద్యాసంస్థలకు సెలవు
- అర్జెంటీనా-స్పెయిన్ ఫైనల్ మ్యాచ్ కోసం విద్యార్థుల విజ్ఞప్తికి ప్రభుత్వాల ఆమోదం
- కేరళలో జనరల్ ఎడ్యుకేషన్ శాఖ పరిధిలోని అన్ని పాఠశాలలకు సెలవు
- మ్యాచ్ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు
- మణిపూర్‌లో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు కూడా సెలవు
- ప్రపంచకప్ ఫైనల్‌ను విద్యార్థులు వీక్షించేందుకు ప్రత్యేక నిర్ణయం

### రూ.కోట్ల విలువైన భూమి

## కబ్జాకు యత్నం..

### తమ్మినేని సహా కుటుంబసభ్యులపై కేసు



ఓ భూ వ్యవహారంలో వైకాపా నేత, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తో పాటు ఆయన కుటుంబసభ్యులపై శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పేజి 2లో ▶

### బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వకుండా ఎవరు అడ్డుకున్నారు?: శ్రీధర్‌బాబు



కరీంనగర్: ప్రతి జిల్లాలో ఎల్‌నినో సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలపై ప్రణాళికను రూపొందించి అమలు చేస్తామని చెప్పారు. పేజి 2లో ▶

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు..

## తస్మాత్ జాగ్రత్త!

- మళ్లీ కరోనా కలకలం
- ఏపీ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పెరుగుతున్న కేసులు

2లో



### ఆగస్టు 3 వరకు

# నేతలు గాంధీభవన్‌కు రావొద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



### పదవుల కోసం వచ్చే వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని స్పష్టమైన ఆదేశాలు

- ఆగస్టు 3 వరకు నేతలు గాంధీభవన్‌కు రావొద్దని సూచన.
- పదవుల కోసం వచ్చే వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని ఆదేశం.
- ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లాల వారీగా సమీక్షలు.
- వచ్చే 10 రోజులు నియోజకవర్గాల్లోనే పనిచేయాలని నేతలకు సూచన.

పదవుల కోసం గాంధీభవన్‌కు వచ్చే వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ ముఖ్య నేతలకు సూచించారు. ఎస్ఐఆర్‌పై నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రేపటి నుంచి ఆగస్టు 3 వరకు నేతలు గాంధీభవన్‌కు రావొద్దని, పూర్తిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కొందరు నేతలు హైదరాబాద్‌లోనే ఉండి ప్రజల్లోకి వెళ్లడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ గడువు ఆగస్టు 3 వరకు పొడిగించబడిందని, ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్టీ ఇన్‌ఛార్జిలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




"పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండండి.. హైదరాబాద్ చుట్టూ తిరుగుతూ సమయం వృథా చేయొద్దు."

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

- ఆగస్టు 3 వరకు నేతలు గాంధీభవన్‌కు రావొద్దు.
- పదవుల కోసం వచ్చే వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దు.
- 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 489 సమావేశాలు జరిగాయి.
- ఇన్‌ఛార్జి మంత్రులు అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్‌పై సమీక్షలు నిర్వహిస్తారు.
- వచ్చే 10 రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలి.
- హైదరాబాద్‌లో కాకుండా క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేయాలి.
- బీఎల్‌వోల నివేదికల కంటే బీఎల్‌ఏల నివేదికలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- బాగా పనిచేసే 100 మంది బీఎల్‌ఏలకు రాహుల్ గాంధీతో ఫొటో దిగే అవకాశం కల్పిస్తామని తెలిపారు.

## తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: సీఎం చంద్రబాబు



- సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది.
- ప్రపంచ స్థాయిలో తెలుగు సినిమా మరింత గుర్తింపు పొందాలి.
- సాంకేతికత, సృజనాత్మకతతో కొత్త తరానికి అవకాశాలు కల్పించాలి.


అమరావతి: 72వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రఅనత్తీఎఎబ) అభినందనలు తెలిపారు. సినిమా కీర్తిని మరింత పెంచి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని గర్వకారణంగా నిలిచిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, చిత్ర బృంద సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు చెప్పారు. కళ, సంస్కృతి, సినిమా మన గుర్తింపునకు, వారసత్వానికి బలమైన స్తంభాలని సీఎం వ్యాఖ్యానించారు. తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, తన ప్రతిభతో రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీతలందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు, మరెన్నో ప్రశంసలు దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బెస్ట్ విషెస్ తెలిపారు.

72వ జాతీయ చలన చిత్ర పురస్కార విజేతలను సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. నిహారిక కొణిదెల నిర్మించిన కమిటీ కుర్రోళ్లు ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. నేషనల్ ఫిలిమ్స్‌లో 9 అవార్డులతో టాలీవుడ్ సత్తా చూపించడం గర్వంగా ఉందని దుర్గేష్ హర్షం వ్యక్తంచేశారు. కథ, నటన, సాంకేతిక నైపుణ్యం, కాస్ట్యూమ్ డిజైనింగ్, మేకప్, నిర్మాణ విలువలు ఇలా అన్ని విభాగాల్లో తెలుగు సినిమా ప్రతిభ చాటిందని కొనియడారు.

### సీఎం చంద్రబాబు ముఖ్యాంశాలు

- తెలుగు సినిమా గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందాలి.
- కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగాలి.
- యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు పెంచాలి.
- ప్రభుత్వం నుంచి సినీ పరిశ్రమకు నిరంతర సహకారం ఉంటుంది.

## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం



2లో

### వ్యక్తిత్వ హననం కట్టడికి పార్లమెంట్‌లో చట్టం తేవాలి: లావు శ్రీకృష్ణదేవరాయలు



2లో

ప్రజా దివాన్
TGTEL/25/A0827
తెలుగు దినపత్రిక
20-07-2026

# సంపాదకీయం

## ఆదర్శం విడిచి.. అరాచకం వైపు!

నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండాలా? ప్రజలే నాయకుడికి ఆదర్శంగా ఉండాలా? ప్రజలను ముందుండి నడిపించేవాడే నాయకుడు కనుక నాయకుడే ఆదర్శంగా ఉండాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మన నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండేవారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు చెప్పిన మాటలను ప్రజలు తూచా తప్పకుండా ఆచరించేవారు. మహాత్మాగాంధీ ఒక్క పిలుపు ఇవ్వగానే మహిళలు ముందుకు వచ్చి తమ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను విరాళంగా ఇవ్వడం మనకు తెలిసిందే. అప్పట్లో నాయకులపై ప్రజలకు అంత నమ్మకం ఉండేది. తాజాగా అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం కొనుగోళ్లు చేయవద్దని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తికి కూడా ప్రజలు స్పందించారు. దీంతో దేశంలో బంగారం వినియోగం తగ్గుతోంది. అయితే, కాలక్రమంలో రాజకీయ నాయకులపై ప్రజలకు నమ్మకం పోతోంది. నాయకులు చెప్పే మాటలను ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలు మాత్రమే ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. అంతులేని హామీల విషయంలో రాజనీతిజ్ఞత మాత్రం కనిపించడం లేదు. రాష్ట్రాలతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న ఉచిత పథకాలపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. అయితే పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలి? అన్న ప్రశ్న వేధిస్తున్న సమయంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామం ఒకింత ఉపశమనం కలిగిస్తోంది. ఆ ఎన్నికల్లో సినీ నటుడు జోసెఫ్ విజయ్ ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ అధికారంలోకి వచ్చింది. అభ్యర్థులు ఎవరో ఓటర్లకు తెలియదు. తమ ఓటర్లు ఎవరో, నియోజకవర్గాల సరిహద్దులు ఏమిటో అభ్యర్థులకు తెలియదు. ఓట్ల కొనుగోలుకు పైసా ఖర్చు చేయలేదు. అయినా మెజారిటీ స్థానాలలో టీవీకే అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల్లో గెలుపోటములను డబ్బు మాత్రమే ప్రభావితం చేయజాలదని తమిళనాడు ఎన్నికలు రుజువు చేశాయి. ఈ ఎన్నికల సందర్భంగా ఆదర్శంగా వ్యవహరించిన జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అంతే ఆదర్శంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఒక బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు భోజనం క్యారియర్‌తో సచివాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి... కార్యాలయ పనివేళలు ముగియగానే సాయంత్రం 5 గంటలకు ఇంటికి వెళ్లిపోతున్నారు. మనకు తెలిసిన రాజకీయాలలో జోసెఫ్ విజయ్ వ్యవహార శైలి వినూత్నంగా ఉంది. ప్రభుత్వంలో అవినీతికి స్థానం లేదని రుజువు చేయడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తనను అభినందించడానికి వచ్చిన పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో సీఎం విజయ్ డిప్లమాటిక్‌గా మెలుగుతున్నారు. వివిధ శాఖలలో టెండర్లు, ఇతరత్రా నిర్ణయాలు పారదర్శకంగా జరిగిపోతున్నాయి. టెండర్లు నిబంధనల ప్రకారం ఆటోమేటిగ్గా ఖరారవుతున్నాయి. లాలూచీలకు తావుండటం లేదు. అంతా ఆన్‌లైన్లో పారదర్శకంగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు లంచాలు డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేసే వెసులుబాటు కూడా కల్పించారు. రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యం కొనుగోళ్లలో అధికార పార్టీకి మామూళ్లు అందడం ఆనవాయితీగా వస్తోంది. తమిళనాడులో ఈ ధోరణికి కూడా ఇప్పుడు అడ్డుకట్ట వేశారు. అధికార పార్టీకి కమీషన్లు ఇచ్చేవారు ఆ మేరకు ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యం ధరలు తగ్గించాలని ముఖ్యమంత్రి విజయ్ ఆదేశించారట! దీంతో ప్రభుత్వ కొనుగోలు ధర తగ్గి ఆదాయం పెరిగింది. ముఖ్యమంత్రి అండ చూసుకొని ప్రజలు కూడా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. మొత్తం మీద జోసెఫ్ విజయ్ ప్రస్తుతం ఆదర్శ సీఎంగా పనిచేస్తున్నారు. ఫలితంగా ప్రజలకు ఆయనపై నమ్మకం మరింత పెరిగిందని చెబుతున్నారు. దండిగా డబ్బున్న వారికే పార్టీ టికెట్లు ఇవ్వడానికి అలవాటుపడిన రాజకీయ పార్టీలకు జోసెఫ్ ఆదర్శంగా నిలిచారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో రాజకీయాలు ఇంతే ఆదర్శంగా ఉండేవి.

**నాడు తెలుగు నాట...**

ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశాక తెలుగునాట కూడా ఇటువంటి ఆదర్శ పోకడలను చూశాం. రాజకీయ నేపథ్యం లేని యువతీ యువకులకు ఎన్టీఆర్ టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ టికెట్ పొందిన జీవన్‌రెడ్డి, ప్రతిభాభారతి, యనమల రామకృష్ణుడు వంటి వారు అతి స్వల్ప వ్యయంతో, అంటే పది నుంచి పదిహేను వేల రూపాయల ఖర్చుతో ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించడమే కాకుండా ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా చేశారు. మంత్రులు, శాసనసభ్యులు అవినీతికి పాల్పడాలంటే వణికిపోయేవారు. అప్పట్లో కూకట్‌పల్లి నుంచి గెలిచిన ఎం.రామచంద్రరావును కార్మిక శాఖ మంత్రిగా నియమించారు. ఆయన అవినీతికి పాల్పడుతున్నారని ఎన్టీఆర్‌కు సమాచారం అందింది. దీంతో సదరు మంత్రిపై నిఘా పెట్టవలసిందిగా అవినీతి నిరోధక శాఖను ఎన్టీఆర్ ఆదేశించారు. ఆ శాఖకు అప్పట్లో వి.అప్పారావు అధిపతిగా ఉండేవారు. ఎన్టీఆర్ ఆదేశాల మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని సచివాలయంలో మంత్రి రామచంద్రరావు పది వేల రూపాయలు తీసుకుంటుండగా నేరుగా పట్టుకున్నారు. లంచం తీసుకున్న కేసులో ఒక మంత్రిని పట్టుకోవడం అదే ప్రథమం. అప్పట్లో అదో సంచలనం. అయితే రాజకీయాల్లో ఆదర్శంగా ఉండటం అంత ఆషామాషీ కాదని తెలియడానికి ఎన్టీఆర్ అంతటి నాయకుడికీ ఎంతో కాలం పట్టలేదు. ఈ సంఘటన జరిగిన కొంత కాలానికే నాదెండ్ల భాస్కరరావు రూపంలో ఎమ్మెల్యేలు సంఘటితమై అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దె దించారు. ఆ తర్వాత జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం, ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఎంత కాలం నిక్కచ్చిగా రాజకీయాలు చేయగలరో వేచి చూడాలి. రాజకీయాల్లో డబ్బు ప్రభావం లేని రోజుల్లోనే నిజాయితీగా ప్రభుత్వాన్ని నడపడం కష్టతరమని ఎన్టీఆర్ ఉదంతంలో రుజువైంది. ఇప్పుడు అవినీతి ప్రజల దైనందిన జీవితంలో భాగమైపోయింది. రాజకీయాల్లో కూడా అవినీతి ఒక భాగమైంది. ప్రజలు కూడా అవినీతిని పట్టించుకోవడం లేదు. దానికి అలవాటు పడిపోయారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో మార్పు సాధ్యమని జోసెఫ్ విజయ్ నిరూపిస్తున్నారు. అయితే, ఇది ఎంత కాలం? అన్న ప్రశ్న ఉండనే ఉంది.

**వ్యవస్థీకృత అవినీతి**

ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో విలువలు క్రమంగా క్షీణిస్తూ వచ్చాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న ఈ ధోరణి తెలుగు రాష్ట్రాలను కూడా కమ్మేసింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అవినీతి వ్యవస్థీకృతం అయింది. టెండర్ల వ్యవస్థకు నిర్వచనం మారిపోయింది. ప్రభుత్వ పెద్దలు ఎంపిక చేసిన వారికే టెండర్లు దక్కే విధానం అమల్లోకి వచ్చింది. టెండర్లు పొందిన వారు నాయకులకు ఆరు శాతం కమీషన్ ఇవ్వడం ఒక రకంగా చట్టబద్ధమైపోయింది. రాజశేఖరరెడ్డి అమలు చేసిన ఈ విధానం ఆ తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ విస్తరించింది. ఫలితంగా అవినీతి వ్యవస్థీకృతం అయింది. తెలుగునాట విలువల క్షీణత దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మొదలైంది. అయితే రాజకీయ వైషమ్యాలు ఒక స్థాయికి మించి దిగజారలేదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్‌కు కాంగ్రెస్ పార్టీయే ప్రధాన ప్రత్యర్థిగా ఉండేది. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు తర్వాత రాజకీయాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం మొదలైంది. కులాలను కూడా రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. ఈ పాపానికి కాంగ్రెస్ నాయకులే కారణం. అప్పటి నుంచీ తెలుగునాట కులాల కుంపట్లు రాజుకున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మరింత వికటించింది. తెలంగాణలో కులాల రొచ్చు ఉండేది కాదు. అలాంటిది ఇప్పుడు తెలంగాణలో కూడా ఈ జాడ్యం విస్తరిస్తోంది. నాయకుల మధ్య వైషమ్యాలు పెరిగిపోయాయి. రాజకీయ విభేదాల స్థానంలో వ్యక్తిగత కక్షలు రంగప్రవేశం చేశాయి. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మధ్య వ్యక్తిగత స్థాయిలో వైరం ఏర్పడింది. ఇరుపక్షాలు కళ్లలో కళ్లు పెట్టి చూసుకోలేని పరిస్థితి. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు మరింత దిగజారాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు--మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి.

## బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వకుండా ఎవరు అడ్డుకున్నారు?: శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, తాగునీరు, వైద్యం, విద్యుత్, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. "సాగునీటి విషయంలో మాకు ఎలాంటి భేషజాలు లేవు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) చెప్తే తప్పకుండా మేడిగడ్డ, కన్నెపల్లి నుంచి నీళు ఎత్తిపోస్తాం. ఒక్కరోజు లక్ష క్యూసెక్కులు రాగానే విపక్ష నేతలు గోల చేశారు. ప్రస్తుతం గోదావరిలో 16వేల క్యూసెక్కుల వరద కూడా లేదు. యువతను కేటీఆర్ పక్కదోవ పట్టించే యత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదు. పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వకుండా ఎవరైనా అడ్డుకున్నారా?రెండున్నరేళ్లలో 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పాం.. జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం"అని శ్రీధర్‌బాబు అన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కరోనా మహమ్మారి మళ్లీ జూలు విదుల్చుతోంది. ఏపీ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కరోనా లక్షణాలతో ఏపీలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. వారంతా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మధుమేహం, దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు తీసుకుంటున్నవారు, క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్న రోగులు, ఆస్తమా, సీవోపీడీ వంటివాటితో బాధపడుతున్నవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పిల్లలు, వృద్ధులు, గర్భిణుల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న వైరస్ వేరియంట్‌ను గుర్తించేందుకు శాంపిళ్లను పుణె ల్యాబ్‌కు పంపారు. అయితే పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొంటున్నారు. కరోనా ఎండెమిక్ స్థాయిలో ఉండటం వల్ల వ్యాప్తి కూడా తక్కువగా ఉంటుందన్నారు.

**భయం వద్దు.. అప్రమత్తత అవసరం**

దక్షిణాది రాష్ట్రాల్లో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. తెలంగాణలో ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదు. గాంధీలో.. భారీసంఖ్యలో రోగులకు చికిత్స చేసిన అపార అనుభవం ఉంది. ఒకవేళ కేసులు పెరిగితే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిపై కరోనా ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఇలాంటివారు గుంపుల్లోకి వెళితే మాస్క్ ధరించడం తప్పనిసరి. చేతి శుభ్రత పాటించాలి. ఎక్కువమంది గుమిగూడే చోటుకు వెళ్లకూడదు. అత్యవసరమైతే తప్ప.. ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఏడాదికి ఒకసారి ఫ్లూ, న్యూమోకోకల్ వ్యాక్సిన్లు తీసుకోవాలి. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పకుండా ఈ టీకాలు తీసుకోవడం ద్వారా కరోనా నుంచి రక్షణ ఉంటుంది.

రోజూ కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయడం.. సరైన నిద్ర, నీళ్లు తాగడం, ఒత్తిడి తగ్గించుకోవడం, సమతుల ఆహారంతో వ్యాధి నిరోధక శక్తి తగ్గకుండా చూసుకోవచ్చు. తీవ్రమైన జ్వరం, నొప్పులు, కడుపులో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరంలో ఆక్సిజన్ శాతం తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్పించాలి.

## వ్యక్తిత్వ హననం కట్టడికి పార్లమెంట్‌లో చట్టం తేవాలి: లావు శ్రీకృష్ణదేవరాయలు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని.. కట్టడికి చట్టం కూడా తేవాలని కేంద్రాన్ని కోరినట్లు తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మ్యూల్ అకౌంట్లు, షెల్ కంపెనీలు, ఆన్‌లైన్ సైబర్ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. సైబర్ మోసాలతో ప్రజలు పొదుపు సొమ్మును భారీగా కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష భేటీకి హాజరైన తర్వాత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు.

"తెదేపా తరపున పలు జాతీయ, రాష్ట్ర అంశాలను అఖిలపక్ష భేటీలో ప్రస్తావించాం. దేశంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నదుల అనుసంధానంపై జాతీయ స్థాయిలో చర్చ జరపాలని విజ్ఞప్తి చేశాం. గోదావరి-పెన్నా అనుసంధాన ప్రాజెక్టును వేగవంతం చేయాలని, ఆక్వా రైతులకు ఫీడ్ వ్యయం తగ్గించే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరాం. పశ్చిమాసియా సంక్షోభంతో ఆక్వా ఫీడ్ ముడిసరకు ధరలు పెరిగాయి. పొగాకు రైతులు ధరల పతనంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని కోరాం.

పోలవరం తొలి దశను 2027 మార్చి నాటికి పూర్తి చేయడమే ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పాం. 36 సాగునీటి ప్రాజెక్టులను 2029లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.60 వేల కోట్ల కేంద్ర సహకారం కోరాం. ఈసారి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇస్తాయని భావిస్తున్నాం. అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా ఉన్నారు. మతం, కులం పేరుతో హింసకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



పెబ్బేరు పట్టణం: శౌచాలయానికి వెళ్లిన నిండు గర్భిణి.. పురిటి నొప్పులు అధికమై అక్కడే మగబిడ్డను ప్రసవించిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరులో ఆదివారం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా బోరవెల్లి గ్రామానికి చెందిన గర్భిణి లావణ్య భర్త రాముడుతో కలిసి వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు బయలుదేరారు. మార్గంమధ్యలో పెబ్బేరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు దిగిన ఆమె.. సులభ్ కాంప్లెక్స్‌లోని శౌచాలయానికి వెళ్లారు. ఈ సమయంలో ఆమెకు పురిటి నొప్పులు అధికమవడంతో అక్కడే మగబిడ్డను ప్రసవించారు. స్థానిక మహిళలు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో చేరుకున్న సిబ్బంది తల్లీబిడ్డకు ప్రాథమిక చికిత్స అందించి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.

## 'వందేమాతరం' గేయాన్ని అవమానిస్తే..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: జాతీయ గేయం 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణించనున్నారు. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో  భాగంగా తొలిరోజే (సోమవారం) ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ ఆనర్ (సవరణ)-2026' బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

1971 నాటి చట్టం ప్రకారం జాతీయ చిహ్నాలతోపాటు జాతీయ జెండా, రాజ్యాంగం, జాతీయ గీతాన్ని అవమానపరచడం చట్టరీత్యా నేరం. దీనికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష పడొచ్చు. తాజాగా ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా ఆ జాబితాలో 'వందేమాతరం' గేయాన్ని చేర్చనున్నారు. ఈ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వందేమాతరానికి.. జాతీయ గీతం 'జన గణ మన'తో సమాన హోదా కల్పించేందుకు ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొస్తోంది. ఈ గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించారు. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది.

## ఫిఫా ప్రపంచకప్ ఫైనల్..

మొదటి పేజీ తరువాయి

కేరళ ప్రభుత్వం స్కూల్ పిల్లలకు శుభవార్త చెప్పింది. ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటించింది. జనరల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలకు ఈ నిర్ణయం వర్తిస్తుందని తెలిపింది. ఆదివారం రాత్రి అర్జెంటీనా-స్పెయిన్  మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌ను చూసేందుకు అవకాశం కల్పించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరగా.. వారి విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించింది. విద్యాశాఖ మంత్రి ఎన్.షంసుద్దీన్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించారు. "ఇప్పుడు సంతోషమేనా పిల్లలూ?" అంటూ ఆయన పోస్టు చేశారు.

మరోవైపు.. మణిపుర్ ప్రభుత్వం కూడా సోమవారం రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్, సీబీఎస్ఈ, ఇతర బోర్డులకు అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలలతో పాటు ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ఎయిడెడ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు జులై 20న మూసివేయాలని పేర్కొంది. ప్రపంచకప్ ఫైనల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆస్వాదించేందుకు సెలవు ప్రకటించినట్లు ప్రభుత్వం తెలిపింది.

## రూ.కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నం..



మొదటి పేజీ తరువాయి

మధ్యవర్తిత్వం చేసిన వారితో పాటు మొత్తం 13 మందిపై కేసు నమోదవగా 8 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. "శ్రీకాకుళంలోని బలగ పరిధి సర్వే నంబర్ 35/13లో ఉన్న రూ.3 -4కోట్ల విలువైన భూమి కబ్జాకు కొందరు యత్నించారు. ఈ భూమికి సంబంధించి 1992-1998 మధ్య కొన్ని అమ్మకాల లావాదేవీలు జరిగాయి. అంధవరపు గోవిందరాజులు అనే వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రం సృష్టించారు. ఒడిశాలోని జయపురకు చెందిన అడబాల రజనీని గోవిందరాజులు కుమార్తె అంధవరపు రజనీగా చూపించి తమ్మినేని చిరంజీవి నాగ్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. స్థలానికి ప్రహరీ నిర్మించే ప్రయత్నాన్ని అసలు యజమాని కుటుంబ సభ్యులు అడ్డుకుని పోలీసులను ఆశ్రయించడంతో నకిలీ పత్రాలు, తప్పుడు వారసత్వం సృష్టించడం, తప్పుడు రిజిస్ట్రేషన్ తదితర అంశాలు వెలుగులోకి వచ్చాయి.

**వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి**

ఈ వ్యవహారం వెనుక తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణి ఉన్నట్లు గుర్తించాం. ఈ కేసులో నిందితులుగా ఉన్న అడబాల రజనీ (A1), తెలుగు సతీష్ కుమార్ (A2), సలిపిల్లి లక్ష్మణరావు (A3), ముదాడ్ల ఉపేంద్ర కుమార్ (A8), జెగురిపాటి ఉపేంద్ర రావు (A9), మామిడి గోపాలకృష్ణ (A10), సాంబాన సాంబశివరావు (A11), కూన పెద్దిరాజు (A12)ను అరెస్ట్ చేశాం. త్రినాథ్ (A4 ), తమ్మినేని చిరంజీవి నాగ్ (A5), తమ్మినేని సీతారాం (A6), తమ్మినేని వాణి (A7), బొడ్డేపల్లి అరుణ (A13) (సబ్‌రిజిస్ట్రార్)పై దర్యాప్తు కొనసాగుతోంది. మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తాం" అని ఎస్పీ తెలిపారు.

## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం రేగింది. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి తనను వేధిస్తున్నారంటూ కర్ణాటకకు చెందిన ట్రైనీ మహిళా ఐపీఎస్ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

"ఉదయ్ కృష్ణారెడ్డి అసభ్యకర మెసేజ్‌లు పంపాడు. నా ఫోన్ లాక్‌ని పాస్‌వర్డ్ చెప్పాలని బెదిరించాడు. గదిలో బంధించి జుట్టు పట్టుకుని దాడి చేశాడు. మెడకు కత్తిపెట్టి బెదిరించాడు. శారీరకంగా వేధించి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అనుమతి లేకుండా ప్రైవేట్ వీడియోలు తీశాడు. ఆ వీడియోలను నా భర్తకు పంపిస్తానని బ్లాక్‌మెయిల్ చేశాడు" అని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2), బీఎన్ఎస్, 66ఈ, 67ఏ ఐటీఏ యాక్ట్ 2008 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక

20-07-2026

# గంభీరావుపేటలో ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు

**- బోనాలతో మహంకాళి ఆలయానికి వెళ్తున్న మహిళలు**

ప్రజాదివాస్




తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస మహంకాళి అమ్మవారి బోనాలఉత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో శనివారం వాల్మీకి బోయ సంఘం మరియు వివిధ కుల సంఘాల వారు గ్రామస్తులు మహంకాళి బోనాలను ఘనంగా.నిర్వహించారు.మహిళలు నెత్తిన బోనాలు శివసత్తుల పూనకాలతో, ఆటపాటలు,డప్పు చప్పుల మధ్య ఆలయానికి ఊరేగింపుగా తరలి వెళ్లారు.ఈ పండుగలో భాగంగా మహిళలు కొత్త కుండలలో వండిన అన్నం, బెల్లం, పాలు కలిపి నైవేద్యంగా (బోనం) సమర్పించి అమ్మవారికి చీరె సారె ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్ల జెల్లను చల్లంగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణంలో సంతరించుకున్నాయి.

# పగలే వెలుగుతున్న వీధి దీపాలు

**- గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం**

ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పగలే వెలుగుతున్న వీధి దీపాలు విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుం దన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్య లను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో వీధి దీపాలు నిరంత రం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూని ట్లు విద్యుత్ వృథా అవుతున్నది.ఫలితంగా విద్యుత్ శాఖ గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతు న్నాయి. ప్రత్యేక లైన్ లు ఆన్ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభు త్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో గ్రామ పంచాయతీ కి వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పా టుచేసి ఆన్ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆకునూరులో ఎస్ బీఐ బ్యాంకు ఏర్పాటు చేయాలి.

**- పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పునరుద్ధరించాలి.**
**- మినీ స్టేడియం మంజూరుకు కృషి చేయాలి.**
**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సీపీఐ నేత వినతి.**

ప్రజాదివాస్



చేర్యాల మండలం మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఎస్ బీఐ బ్యాంకు మంజూరు చేసి, ఏటీఎం ఏర్పాటు చేయాలని, యువత, విద్యార్థుల కోసం మినీ స్టేడియం ఏర్పాటుచేసి క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలని, ఎంతో చరిత్ర కలిగిన ఆకునూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పూర్వం నుంచి ఉన్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పున: ప్రారంభించాలని కోరుతూ పలు సమస్యలపై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి గ్రామస్థులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన బిజెపి నాయకులు

**- ఫ్యాక్టరీ లో ఏం జరిగినా గోప్యంగా ఉంచడానికి గల కారణాలేమిటి**
**- ఇటీవల ప్రమాదం జరిగి ఇద్దరికీ తీవ్ర గాయాలు**
**- అధికారుల లోపం వల్లే తరచుగా ప్రమాదాలు**
**- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలీ**
**- ఫ్యాక్టరీలో ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలి**



ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన బిజెపి నాయకులు తంబళ్ల రవి,ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి,అది ఎలా జరిగిందనే వివరాలను అక్కడ ఉన్న మేనేజర్,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,వారు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని,ప్యాక్టరీ యాజమాన్యం బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలీ అని ఫ్యాక్టరీలో కార్మికుల భద్రతకు కచ్చితమైన చర్యలు తీసుకోవాలని,ఇక్కడ ఏ ప్రమాదం జరిగిన ఆ విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచుతున్నారని,ప్రవేట్ వాహనంలో పేసెంట్లను సత్తుపల్లి ప్రవేట్ హాస్పిటల్ కి తరలించడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని,తరచుగా ఫ్యాక్టరీలో ప్రమాదాలు జరుగుతున్నవి ఉన్నత స్థాయి అధికారులు ఫ్యాక్టరీ సందర్శించి లోపాలు ఎక్కడున్నాయో కనిపెట్టాలని,కార్మికుల భద్రత కోసం ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలనీ బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దారా నాగేశ్వరావు,గూడా ముత్యాలరావు,పూచి ప్రసాద్, శ్రీనివాసరావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి.

**- పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

ప్రజాదివాస్

పాత పాల్వంచ జెడ్. పి హైస్కూల్ లో పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కొత్వాల విమలాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. పాతపాల్వంచ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో




ముఖ్యఅతిథిగా పాల్గొన్న విమలాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం పట్ల అనేక సదుపాయాలను కలిగిస్తున్నదనీ, వారికి మంచి యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, క్రీడలకు మంచి గ్రౌండ్ లు ఏర్పాటు చేస్తున్నదని విద్యార్థులు, తల్లిదండ్రులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విమలాదేవి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను కుటుంబ సభ్యులుగా పరిగణించాలనీ సంఘంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జీ.వి), పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,ఉపాధ్యాయులు బి. రాజు, కే.శాంతకుమారి, కాల్వ.సుందరమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి, జి.గౌరీ, గ్రామస్తులు బూసి శ్రీను, యాటా నాని, కోడూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ (చెక్ బౌన్స్ కేసులు మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) లో 63 కేసులు పరిష్కారం అయ్యాయి.

ప్రజాదివాస్

**జిల్లా వ్యాప్తంగా 63 కేసులు పరిస్కారం పరిష్కారమైన కేసుల వివరాలు**

**1. కొత్తగూడెం**

క్రిమినల్ కేసులు ( చెక్ బౌన్స్ కేసులు ) -17
బ్యాంకు పిఎల్ సి కేసులు : 27
మొత్తం పరిష్కారమైన కేసులు : 44

**2. ఇల్లందు**

కేసులు పరిష్కారం కాలేదు

**3. భద్రాచలం**

క్రిమినల్ కేసులు (చెక్ బౌన్స్ కేసులు)- 07
బ్యాంకు రాజ కేసులు :05
మొత్తం పరిష్కారమైన కేసులు : 12

**4. మణుగూరు**

క్రిమినల్ కేసులు(చెక్ బౌన్స్ కేసులు)-04
మొత్తం పరిష్కారమైన కేసులు : 04

**5 దమ్మపేట :**

క్రిమినల్ కేసులు (చెక్ బౌన్స్ కేసులు) :



పరిస్కారం కాలేదు
బ్యాంకు రాజ: 03
మొత్తం : 03

# ఎల్నినో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై వ్యవసాయ శాఖ కీలక సమావేశం



ప్రజాదివాస్

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని వియ్యం బంజర్ లో ఎల్నినో ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు వారం పౌండ్ల నిర్మాణ కార్యక్రమం పై వ్యవసాయ శాఖ అధికారులు ఒక కీలక సమావేశాన్ని నిర్వహించారు ఎంతో గొప్పగా నిర్వహించిన ఈ సమావేశంలో ఎల్నినో ప్రభావం దృష్ట్యా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికల గురించి రైతులకు వివరంగా వివరించారు ఈ సందర్భంగా రైతులు ఆరుతడి పంటలు మరియు తక్కువ కాలపరిమితి కలిగిన పంటలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు అలాగే వ్యవసాయ భూముల్లో ఫారం పౌండ్లు నిర్మించుకోవాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్ రాజు ఇరిగేషన్ ఏఈఈ నరేష్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ కె నరేష్ వి ఎం బంజర్ సర్పంచ్ భూక్య ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ తల్లూరి రవి మరియు ప్రాంతీయ రైతులందరూ రైతులందరూ పాల్గొన్నారు

# సంగారెడ్డి నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు

**– ఓటరు నమోదు ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ బీఎల్ఏలు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి నిర్మలా జగ్గారెడ్డి అత్యవసర సమీక్ష సమావేశం**




ప్రజాదివాస్

సంగారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.ఓటరు నమోదు ప్రత్యేక సవరణ ప్రక్రియ అమలు తీరును సమీక్షించేందుకు ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ బూత్ స్థాయి ప్రతినిధులు, ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.ఓటరు నమోదు ప్రత్యేక సవరణ ప్రక్రియకు ఇంకా పది రోజుల గడువు మాత్రమే ఉండటంతో ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో పలు సూచనలు చేశారు. వారి ఆదేశాల మేరకు సంగారెడ్డిలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు.సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన 282 మంది బూత్ స్థాయి ప్రతినిధులతో జగ్గారెడ్డి ముఖాముఖిగా మాట్లాడి, ఇప్పటివరకు పంపిణీ చేసిన దరఖాస్తు పత్రాలు, తిరిగి అందిన పత్రాలు, ఇంకా రావాల్సిన పత్రాల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం సంగారెడ్డి నియోజకవర్గంలో 66.67 శాతం ఓటరు నమోదు పూర్తైందని తెలిపారు. గడువు ఇంకా పది రోజులు ఉన్నప్పటికీ, రానున్న ఐదు రోజుల్లోనే మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. మూడు రోజుల తర్వాత మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి పురోగతిని పరిశీలిస్తామని, అప్పటికి దాదాపు పూర్తి స్థాయిలో పని ముగియాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి నీటిని వెంటనే విడుదల చేయాలి

**– ఎం ఆర్ పి ఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్.**



ప్రజాదివాస్

కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి కాలువల ద్వార వచ్చే నీటిని నిలిపివేయడంతో అదే కాలువ లపై వచ్చే నీటిపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు బతుకుదెరువు పోతున్నారు అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండి రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ కాలువలపై ఆధారపడిన రైతులు చాలా పేద రైతులు నష్టపోతున్నారని అన్నారు. చాలా రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు.కాలువలు నిలిపివేయడంతో అధికాశాతం పేద రైతు లె నష్టపోతున్నారు. కాలువలపై ఆధారపడి అప్పు చేసి ఉన్న భూమిని పొలాలుగ మార్చుకున్నారు పేదరైతులు.వెంటనే కాలువల ద్వార నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. రోజువారీగ కాకుండా కనీసం వారానికి రెండుసార్లు లేద మూడుసార్లు అయినా నీటిని పంపిణీ చేయాలి.నీటిని విడుదల చేయకుంటే రైతులతో పెద్ద ఎత్తున రాస్తారోకోలు,ధర్నాలు, చేపడుతామణి మార్కుక్ మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు మొండి రమేష్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు.

# పరీక్షా లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి రాజీనామా చేయాలి

**– పర్యావరణవేత్త వంగ్చుక్ తో చర్చలు జరపాలి**
**– సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**
**– అంబేద్కర్ సెంటర్లో నిరసన**




ప్రజాదివాస్

పరీక్ష లీకేజీలకు బాధ్యత వహిస్తూకేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ప్రముఖ పర్యావరణవేత్త వాంఛూక్ తో చర్చలు జరపాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా నీట్ పరీక్ష ఎగ్జామ్ లీకేజీలు జరుగుతున్నాయని, సీబీఎస్ఈ పరీక్ష, అర్హత పరీక్షలు లీకేజీలు జరిగాయని విద్యార్థుల భవిష్యత్తు పట్ల కేంద్ర విద్యా శాఖ మంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ సిఐటియు గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది , ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ ప్రముఖ పర్యావరణవేత్త వాంగ్ చుక్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత 20 రోజులుగా అమర నిరహార దీక్ష చేస్తే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా నిరంకుశంకు వ్యవహరించి కనీస పరమైన చర్చలు జరపకుండా బలవంతంగా తీసుకెళ్లి హాస్పిటల్ చేర్పించడం జరిగిందని అన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు ఉన్నదని,ప్రజాస్వామ్యద్ధంగా చర్చలు జరపాల్సింది పోయి ప్రజాస్వామ్యం అపహాస్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు నీట్ పరీక్ష నికేజీ అనంతరం దేశవ్యాప్తంగా సుమారు 235 మంది విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని, ఈ మృతులన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ హత్య లేనని కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, నాయకులు రాజులు యాదగిరి శ్రీనివాస్, సుధాకర్, నర్సింలు, మనోజ్ కుమార్, ప్రవీణ్,చరణ్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

**– భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన సంగారెడ్డి బోనాల ఉత్సవాలు**



ప్రజాదివాస్

ఆశాడ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఎఫ్ఆర్ఎస్ ఎల్లమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించారు.

ఐబీ నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు మహిళలు బోనాలతో భారీ ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆశాడ మాసం అత్యంత పవిత్రమైనదని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ ఆచారాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్న కుమ్మరి సంఘం సభ్యులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు శైలేష్ రెడ్డి, కృష్ణ, అశ్విన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం, కుమ్మరి సంఘం పెద్దలు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుర్రాల చెరువులో ఘనంగా ఆషాడ బోనాలు

**– తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా సాగిన వేడుకలు.. భక్తుల కోలాహలం**



ప్రజాదివాస్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాడ మాస బోనాల వేడుకలు అశ్వారావుపేట మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో శ్రీ స్వయంభూ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఆషాడ మాసంలో అమ్మవారిని పూజిస్తే అనారోగ్యాలు తొలగి, సుఖసంతోషాలు కలుగుతాయని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో ఉదయం నుంచే గుర్రాలచెరువు గ్రామంలో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది.గ్రామంలోని మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, నిష్ఠతో బోనాలను తయారుచేసి, పసుపు, కుంకుమ, వేపాకులతో ఘటాలను అందంగా అలంకరించారు. "బోలో బోనాలమ్మా బోల్" అంటూ భక్తుల నినాదాలు, డోలు సన్నాయి వాయిద్యాలు, పోతురాజుల నృత్యాల నడుమ గ్రామ వీధుల్లో బోనాల ఊరేగింపు అత్యంత భక్తిమయంగా సాగింది.ఈ వేడుకల్లో అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ ప్రముఖ కీలక నాయకురాలు కాసాని నాగ శేషా పద్మ, అశ్వారావుపేట మున్సిపాలిటీ 14 వ వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు స్వయంగా సాంప్రదాయబద్ధంగా బోనాలను తలపై ఎత్తుకొని గ్రామ వీధుల్లో భక్తులతో కలిసి ఊరేగింపుగా నడిచారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రముఖ నాయకురాలు కాసాని నాగ శేషా పద్మ మాట్లాడుతూ "అమ్మవారి కృపాకటాక్షాలతో మండలంలోని ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు విలసిల్లాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని మొక్కుకున్నాం" అని తెలిపారు.కౌన్సిలర్, ప్రముఖ వైద్యురాలు డా. భూక్యా ఉదయ జ్యోతి మాట్లాడుతూ "ఇలాంటి సాంప్రదాయ పండుగల ద్వారానే మన తెలంగాణ సంస్కృతి, ఐక్యత నిలబడుతుందని, ప్రజలందరూ ఇంతటి భక్తిభావంతో పండుగలో పాల్గొనడం చాలా అభినందనీయం" అని పేర్కొన్నారు.బోనాల సమర్పణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, యువకులు, గుర్రాలచెరువు గ్రామ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు



**– శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, అధికారులు, గ్రామస్తులు**

ప్రజాదివాస్

హైదరాబాద్ రవీంద్ర భారతి కళావేదిక లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ వారు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వారి అర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి 'లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ' అవార్డు ముఖ్య అతిధి గా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు పృథ్వీ రాజ్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మీ లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డు లు మాకు భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తొడ్పాటు అందిస్తాయని ఎల్లవేళలా మాకు వెన్నంటి ఉండి నడిపిస్తున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు..ఈ కార్యక్రమం లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా, పట్నం కమలా మనోహర్ మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**– పద్మశాలి సంఘం ఆషాఢ విందు.. ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు**



ప్రజాదివాస్

ఆషాఢ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.మొదటగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆషాఢ విందు భోజన కార్యక్రమంలో పాల్గొని సంఘం పెద్దలు, సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆషాఢ మాస శు భాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అనంతరం మల్కాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో మల్కాపూర్ గౌడ్ సంఘం మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, రామప్ప, జలేందర్, అంజద్, వాజిద్‌తో పాటు పద్మశాలి సంఘం, గౌడ్ సంఘం నాయకులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కీలక దిశానిర్దేశం



ప్రజాదివాస్

పెనుబల్లి మండలంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు బిఎల్ఎ లకు సర్ ప్రోగ్రాం పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దిశా నిర్దేశం చేశారు ఓటర్ లిస్టులో అందరి పేర్లు వచ్చేలా పొరపాట్లను సరి చేసుకోవాలని నిజమైన ఓటర్లను గుర్తించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ పనులన్నింటిని ఆగస్టు మూడు నాటికి పూర్తి చేయాలని ఆయన కార్యకర్తలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు కలగాల వెంకటరావు చెక్కిలాల మోహన్ రావు లక్కినేని వినిలి చెక్కిలాల లక్ష్మణరావు కొప్పుల గోవిందరావు నీలాద్రి బాబు మందడి అశోక్ తదితరులు హాజరయ్యారు

## బీసీ సంఘ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తో జాజాల రమేష్ భేటీ



ప్రజాదివాస్

హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మరియు ఇతర బడుగు బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఉపాధి, యువత సాధికారత, సామాజిక న్యాయం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా జాజాల రమేష్ మాట్లాడుతూ, గత 16 సంవత్సరాలుగా విద్యార్థుల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల హక్కులు, సంక్షేమం కోసం వివిధ సామాజిక ఉద్యమాల్లో పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## చెరువులో ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

ప్రజాదివాస్



చెరువులో ఉన్న బర్రెలను చెరువు గట్టుకు తోలడానికి వెళ్లి ప్రమాదవశత్తు చెరువులో నీట మునిగి బర్ల కాపరి మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య 68 సంలు అనే బర్రెల కాపరి బర్రెలు మేపుకుంటూ జీవిస్తాడని తేదీ 17/7/2026 రోజున ఉదయం 10 గంటలకు గ్రామంలోని బర్రెలను మేపుకుంటూ చెరువు వద్దకు వెళ్లాడని రాత్రి అయినా తిరిగి ఇంటికి రాలేదుఅని దాంతో తన భర్త గురించి వెతకగా తేదీ 18-07-2026 ఉదయం 0600 గంటలకు, చెరువులో తన శవం లభ్యమైనదని దేవేంద్ర తెలియజేసింది, తన భర్త లస్మయ్య ఇంటి నుంచి బర్రెలను మేపడానికి వెళ్లి, అట్టి బర్రెలు గ్రామా శివారులో గల చెరువులోకి పోగా, వాటిని గట్టుపైకి తోలడానికి లస్మయ్య చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించినాడని, అతని భార్య ఎలుక దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి తదుపరి విచారణ కొనసాగుతుందని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు

# విజయ డైరీ భవిష్యతులో మరింత అభివృద్ధి కావాలి...అరికేపుడి గాంధీ

- పీజేఆర్ స్టేడియంలో విజయ డైరీని ప్రారంభించిన శాసనసభ్యుడు గాంధీ
- విజయ డైరీని నిలబెట్టాలి
- పాడి రైతుల సంక్షేమంకి ప్రాధాన్యత
- ప్రభుత్వ రంగ సంస్థ విజయ డైరీ స్టేడియం లో ఏర్పాటు హర్షణీయం
- ప్రజల ఆరోగ్యం పట్ల రాజీ లేని పోరాటం ప్రజా ప్రభుత్వం విధానం
- భవిష్యతులో మరింత బలోపేతం కావాలని ఆకాంక్ష

ప్రజాదివాస్





తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషి లో భాగంగా ప్రజల ఆరోగ్యం పై రాజీ లేని విధానాన్ని అమలు చేస్తుందని శాసనసభ్యులు, పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. పీజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన విజయ డైరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పీజేఆర్ స్టేడియం ను ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డైరీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమించలన్న లక్ష్యంతో మహిళలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించే క్రమంలో పీజేఆర్ స్టేడియం లో ప్రభుత్వ రంగ సంస్థ విజయ డైరీ ని ఏర్పాటు చేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై ఉత్తమమైన సేవలు ఓపికతో అందించి విజయ డైరీ సంస్థను బలోపేతం చేసేందుకు క్రమశిక్షణ తో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, రఘునాథ్ రెడ్డి,రఘునందన్ రెడ్డి,నాగేందర్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిరియాల ప్రీతం జన్మదిన వేడుకలు

- అంబరాన్ని అంటిన కాంగ్రెస్ నాయకులు సంబరాలు
- ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖ రాజకీయనాయకులు, వ్యాపారవేతలు

ప్రజాదివాస్

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో యువనాయకులు మిరియాల ప్రీతం జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , పీసీసీ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ మాజీ రాగం నాగేందర్ యాదవ్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రీతం యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. డివిజన్ అభివృద్ధి కోసం యువనాయకత్వం ఎంతో అవసరమని, ప్రీతం లాంటి యువకులు మరింత ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్





రావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జీవిత కాల సాఫల్య పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు

- ఎంఈఓ ఎన్. శంకర్, హెచ్ఎం పోట్రు రామకృష్ణకు జాతీయ స్థాయి గౌరవం

ప్రజాదివాస్

సదాశివపేట మండల విద్యాధికారి ఎన్. శంకర్ మరియు నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు రామకృష్ణ విద్యా, సామాజిక, పర్యావరణ రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి జీవిత కాల సాఫల్య పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "జాతీయ విద్యావేత్తల విశిష్ట పురస్కారాలు--2026" కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదుగా ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు







మాట్లాడుతూ, ఎన్. శంకర్ మండలంలో విద్యాభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం, పర్యావరణ పరిరక్షణలో చేసిన సేవలను ప్రశంసించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు పోట్రు రామకృష్ణ ప్రాథమిక విద్య బలోపేతం, నూతన బోధనా విధానాల అమలు, సామాజిక స్పృహ, పర్యావరణ పరిరక్షణలో చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో రాజశేఖర్, కృష్ణవేణి, రమాదేవి, పూజ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ పురస్కారాలు అందుకున్న ఎన్. శంకర్, పోట్రు రామకృష్ణలను ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు.

## భవన నిర్మాణ కార్మికులకు అండగా జనసేన నాయకులు : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

ప్రజాదివాస్



కూకట్పల్లి నియోజకవర్గం లోని ఏ.వి.బి పురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వారిచే నిర్వహించిన (లేబర్ కార్డ్ మరియు ఇశ్రమ్ భీమా కార్డ్ ) నమోదు కార్యక్రమాన్నికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ మరియు అధినేత పవన్ కళ్యాణ్ ఉంటారని, ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకం వలన మీ కుటుంబానికి రక్షణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్,వేముల మహేష్, రణదీప్,సింహాద్రి , ప్రసాద్,గోవింద్,శివశంకర్ ,దుర్యోధన,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248 బీజేపీ ఓబీసీ కమిటీ ఏర్పాటు

ప్రజాదివాస్



శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248 ఓబీసీ కమిటీని డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ, ఓబీసీని మరింత బలోపేతం చేసి, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ వినీత్ గౌడ్, ఎం. యాదగిరి, కామరాజు యాదవ్, బీజేపీ నాయకులు ప్రశాంత్, కవిత, సంతోష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్ పరీక్షలు హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అవార్డు స్ఫూర్తితో మల్లారంలో సోలార్ వెలుగులు

**- జాతీయ విజేత మల్లారం పంచాయతీ సరికొత్త అడుగులు**
**- కరెంట్ బిల్లుల భారానికి చెక్.. సోలార్, ఎల్ఈడీ లైట్లతో మల్లారం ముందడుగు**
**- టెక్నాలజీతో పల్లె ప్రగతి.. మల్లారంలో 10 సోలార్, 4 హైమాస్ట్ లైట్ల ఏర్పాటు**
**- గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్న సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 19
సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ డిజిటల్ బాటలో సాగుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామ పంచాయతీ పల్లె ప్రగతిలో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోంది. మొన్ననే కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'సర్పంచ్ సంవాద్' వేదికగా 'డిజిటల్ కృషి - సమృద్ధి గావ్' జాతీయ స్థాయి పోటీల్లో మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి దేశంలోనే ప్రథమ బహుమతి సాధించి గ్రామానికి అంతర్జాతీయ, జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ కోసం ప్రత్యేకంగా డిజిటల్ వెబ్‌సైట్‌ను రూపొందించి పారదర్శక పాలన, రైతులకు సాంకేతిక సేవలు అందించడంలో ఆదర్శంగా నిలిచిన సర్పంచ్, అదే స్ఫూర్తితో ఇప్పుడు గ్రామంలో పర్యావరణహిత సోలార్ విద్యుత్ వెలుగులు నింపుతున్నారు.
రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ ఖర్చులను నియంత్రించడంతో పాటు, గ్రామ ప్రజలకు మెరుగైన భద్రతను కల్పించాలనే ఉద్దేశంతో పంచాయతీ పాలకవర్గం సాంకేతిక వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు వాడుతున్న సాంప్రదాయ విద్యుత్ వీధి దీపాల స్థానంలో ఆధునిక సోలార్ లైట్లను ప్రవేశపెట్టారు. గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరరెడ్డి ఆధ్వర్యంలో మల్లారంలోని ప్రధాన రహదారి, ముఖ్య కూడళ్లలో ప్రాథమికంగా 10 సోలార్ విద్యుత్ వీధి లైట్లను అద్భుతంగా ఏర్పాటు చేశారు. వీటితో పాటు గ్రామంలోని అంతర్గత వీధులన్నింటిలోనూ నాణ్యమైన ఎల్ఈడీ లైట్లను అమర్చారు. చీకటి పడితే గ్రామ ప్రధాన జంక్షన్లు వెలుగులతో నిండిపోయేలా 4 హైమాస్ట్ లైట్లను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం విశేషం. ఈ సరికొత్త లైటింగ్ వ్యవస్థలో భాగంగా సాంకేతిక పర్యవేక్షణ కోసం ప్రతి ఎల్ఈడీ లైటు అమర్చిన విద్యుత్ స్తంభానికి ఒక ప్రత్యేక నంబరును కేటాయించారు. దీనివల్ల ఏ



వీధిలోనైనా లైటు పాడైతే వెంటనే గుర్తించి బాగు చేయడానికి వీలుంటుంది. అంతేకాకుండా ప్రతి ఎల్ఈడీ లైట్ పైన 2 నుంచి 5 సంవత్సరాల వరకు సుదీర్ఘ వారెంటీ ఉండటంతో పంచాయతీకి నిర్వహణ ఖర్చులు కూడా పూర్తిగా తగ్గనున్నాయి. ఈ వినూత్న చర్యల వల్ల గ్రామ పంచాయతీపై నెలనెలా పడే కరెంట్ బిల్లుల భారం భారీగా తగ్గనుందని, తద్వారా మిగిలే ప్రభుత్వ నిధులను గ్రామంలోని ఇతర మౌలిక వసతుల కల్పనకు, వివిధ అభివృద్ధి పనులకు నిరాటంకంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని సర్పంచ్ అర్పిత వీరారెడ్డి స్పష్టం చేశారు. డిజిటల్ వ్యవసాయం నుంచి నేటి సోలార్ వెలుగుల వరకు మల్లారం పంచాయతీ అడుగులు ఇతర పల్లెలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# కరీంనగర్‌లో మంత్రుల బృందం సమీక్ష.. ఎల్-నినో ప్రభావ తీవ్రత తగ్గింపుపై ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో మంత్రుల బృందం భేటీ.. హాజరైన విప్‌లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు**



కరీంనగర్ జిల్లా /ప్రజాదివాస్ జూలై 19
రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో మంత్రుల బృందం ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎల్-నినో ప్రభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రుల బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని శాసనసభ్యులు, నగర మేయర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరై ప్రస్తుత పరిస్థితిని, తాగునీరు, సాగునీటి సరఫరాకు తీసుకుంటున్న ముందస్తు చర్యలను మంత్రులకు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రుల బృందం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించింది.

# పోతుగల్ లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.



ముస్తాబాద్ / జూలై 19 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు మరియు సర్పంచ్ పేదిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ. 2,06,000 విలువైన చెక్కులను 9 మంది లబ్ధిదారులకు అందజేశారు.?లబ్ధిదారులు అందిన సహాయం వివరాలు: బండారి బాలయ్య: రూ. 40,000 పుట్ట లక్ష్మి: రూ. 25,000 వంగ లక్ష్మి: రూ. 25,000 జంగరాజనర్సమ్మ రూ. 24,500 నీరటి చంద్రయ్య: రూ. 22,500 అనమేని లక్ష్మి:రూ. 22,000 వంగపల్లి బాలయ్య: రూ. 20,500 చెప్పాల రేఖకు 20,000 తలారి మణమ్మ: రూ. 6,500 ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనేమేని రాజు, కేసుగాని రాజయ్య,కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, నాయకులు మెరుగు కిరణ్, మామిండ్ల ఆంజనేయులు, మాచర్ల బాలయ్య, రవి, అనమేని అంజయ్యలతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యవనికపై మెరిసిన సిరిసిల్ల తేజాలు..

**- స్కైరూట్ విక్రమ్-1 విజయగాథలో కీలక పాత్ర పోషించిన అడుప సోదరులు, నాగరాజు**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 19
అంతర్జాతీయ అంతరిక్ష రంగ యవనికపై సిరిసిల్ల యువ తేజాలు తళుక్కున మెరిశాయి. శ్రీహరికోట షార్ కేంద్రం నుంచి నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లిన "విక్రమ్-1" ఆర్బిటాల్ ప్రయోగంలో సిరిసిల్లకు చెందిన ముగ్గురు ఇంజనీర్లు భాగస్వాములు కావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన తొలి ప్రైవేట్ అంతరిక్ష సంస్థ "స్కైరూట్ ఏరోస్పేస్" రూపొందించిన ఈ వాహకం మొదటి ప్రయత్నంలోనే ఉపగ్రహాలను దిగువ భూకక్ష్యలో ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రాత్మక విజయగాథలో సిరిసిల్ల పట్టణానికి చెందిన, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు అడుప



సంతోష్ కుమార్, అడుప కిరణ్‌లతో పాటు బొమ్మదేని నాగరాజు కీలక పాత్ర పోషించారు. ఒకే కుటుంబం నుంచి ముగ్గురు ఇంజనీర్లు ఈ అంతరిక్ష ప్రయోగంలో సత్తా చాటడం సిరిసిల్ల ప్రాంత ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రయోగంలో అడుప సంతోష్ కుమార్ "అవియానిక్స్ చెక్ అవుట్ లీడ్"గా వ్యవహరించి, రాకెట్ అవియానిక్స్ వ్యవస్థల తనిఖీలు, పరీక్షలు, ప్రయోగానికి ముందు కీలకమైన గ్రౌండ్ చెక్ అవుట్ కార్యకలాపాలకు నాయకత్వం వహించారు. అడుప కిరణ్ "రాకెట్ క్యాడ్ డిజైనర్"గా రాకెట్ రూపకల్పనకు సంబంధించిన డిజైన్ పనుల్లో కీలక పాత్ర పోషించగా, బొమ్మదేని నాగరాజు "ఎలక్ట్రికల్ ఇంటిగ్రేషన్" విభాగంలో రాకెట్ విద్యుత్ వ్యవస్థల సమీకరణ పనులను విజయవంతంగా నిర్వహించారు. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన విక్రమ్-1 ప్రయోగంలో తమ ప్రతిభాపాటవాలను చూపి, సిరిసిల్ల ఖ్యాతిని దశదిశలా చాటిన ముగ్గురు యువ ఇంజనీర్లను స్థానిక ప్రజలు, యువత విశేషంగా అభినందిస్తున్నారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ.. సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

**- ఆషాఢ మాసం సందర్భంగా వేములవాడలో భక్తుల సందడి.. బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 19
ఆషాఢ మాసం మరియు వర్షాకాలం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం కావడంతో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం చేకూరాలని భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని వేడుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకుని, అభిషేకాలు, మహాలింగార్చన, నిత్య కళ్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు. అలాగే ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని భక్తులు శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బోనాల పండుగలో భాగంగా అమ్మవారిని దర్శించుకుని



తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం మొక్కులు తీర్చుకున్నారు. వర్షాకాలంలో శివారాధనకు విశేష ప్రాధాన్యం ఉందని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ కాలంలో పరమశివుడిని అభిషేకించి ఆరాధించడం ద్వారా సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని భక్తుల విశ్వాసం. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా అన్ని సదుపాయాలను కల్పించారు.

# అమ్మవారి కటాక్షం అందరి పై ఉండాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- ఆషాఢ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 19



అమ్మవారి కటాక్షం అందరి పై ఉండాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం,వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

## చీరాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల నాటటం...



ప్రజాదివాస్
పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో ఆదివారం వై.ఏ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినుల సమక్షంలో పండ్ల మొక్కల నాటటం నిర్వహించారు. జామ, నేరేడు, మామిడి, సీతాఫలం తదితర పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గాలి, నీరు, భూమి, చెట్లు మానవ మనుగడకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆధునిక అభివృద్ధి పేరుతో అడవుల నరికివేత, కాలుష్యం పెరగడం వల్ల భూమి వేడెక్కి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రోటరీ 3150 జిల్లా గవర్నర్ ఉదయ్ సుధీర్ పిలాని పిలుపు మేరకు అన్ని రోటరీ క్లబ్‌లు తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, కార్యదర్శి చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ డా. బాబూరావు, బండారుపల్లి హేమంత్ కుమార్, జాలాది కృష్ణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, గుర్రం రాఘవరావు, గుద్దంటి రమేష్, ప్రసాద్, సురేష్, మొక్కల శ్రీను, వీరాంజనేయులు, లాల్, శంకరరెడ్డి, శ్రీనివాసరావు, అధ్యాపకురాలు భారతి, విద్యార్థినులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి





**- మహిళలు విద్యారంగంలో అగ్రగామిగా వెలుగొందాలి**
**- జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడపా భరత్ కుమార్ వెల్లడి**

ప్రజాదివాస్
మహిళా అభ్యున్నత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, మహిళామణులు అన్ని రంగాల్లో రాణించాలని జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడపా భరత్ కుమార్ తెలిపారు. మండలంలో కొత్తపల్లి గ్రామంలో ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ మహిళ వసతి గృహంలో విద్యార్థినులకు రాష్ట్ర ప్రభుత్వం వారు కల్పించిన వస్త్ర సౌకర్యం దుప్పట్లు మరియు నైట్ డ్రెస్ లు మరియు ఉన్ని చలి కోటులను భరత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కామరాజుపేట గ్రామ మాజీ సర్పంచ్ అడపా వెంకట్రావు, కామరాజుపేట సొసైటీ అధ్యక్షుడు పిర్ల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు తోట బాబి, పోతాబత్తుల శ్రీను, కతారి అంజనీ కుమార్, టిడిపి మహిళ నాయకురాలు రాపాక లక్ష్మి, వసతి గృహం వార్డెన్ జ్యోతి మరియు గోకవరం బీసీ సంక్షేమ సంఘం వసతి గృహం వార్డెన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంతోనే భావితరాల ఉజ్వల భవిష్యత్తు

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**
**- నాయుడుపేట బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు నిత్యావసరాల పంపిణీ**

ప్రజాదివాస్
నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు నేటి సమాజంలో ప్రతి విద్యార్థికి విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యం ఎంతో అవసరమని, ఈ రెండూ ఉంటేనే సమాజంలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎల్.ఏ. సాగరం పరిధిలో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని ఆమె ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రభుత్వం తరఫున షూస్, తువాళ్లు, దుప్పట్లు, మరియు నూతన దుస్తులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఎమ్మెల్యే విజయశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యే అసలైన ఆస్తి.. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత అదే! "సమాజంలో మనకు ఎంత సంపద ఉన్నా లేకపోయినా.. మనల్ని ఉన్నతంగా నిలబెట్టేది కేవలం విద్య మాత్రమే. విద్య అనే ఆయుధం ఉంటే ప్రపంచంలో ఎలాంటి సవాళ్లైనా ఎదుర్కొని నిలబడగలం." అని పేర్కొన్నారు



ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులను కేటాయిస్తోందని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని ఆమె పేర్కొన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం.. నిర్లక్ష్యం వద్దు విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే విజయశ్రీ విద్యార్థినులకు హితవు పలికారు. కోట్లాది రూపాయల సంపద ఉన్నప్పటికీ.. అనుభవించడానికి ఆరోగ్యం సహకరించకపోతే ఆ సంపద వ్యర్థమని వ్యాఖ్యానించారు. వసతి గృహాల్లోని విద్యార్థినులకు మెరుగైన పోషకాహారం, వైద్య సదుపాయాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు ఆరోగ్యంగా పెరిగినప్పుడే చదువుపై దృష్టి పెట్టగలరని అన్నారు.అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరాలి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని, భావితరాల భవిష్యత్తు నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి, తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఘనంగా జరిగిన పంపిణీ కార్యక్రమం ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థినులకు అవసరమైన నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే పంపిణీ చేయగా, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వసతి గృహంలో మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, వార్డెన్లు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి ఆరోగ్యంతో తిరిగిరావాలి

**- ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**
**- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలి**
**- పోలేరమ్మ ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు, అన్నదానం**
**- నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో వేడుకలు**
**- తరలివచ్చిన జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు**

ప్రజాదివాస్
ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ తిరుపతి జిల్లా నాయుడుపేటలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రతిష్టాత్మక పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జనసైనికులు, అభిమానులు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మొక్కుబడులు సమర్పించారు. అనంతరం భక్తులకు, పేదలకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు.ప్రజాసేవకై ఆరోగ్యాన్ని లెక్కచేయని నేత: ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిఖార్సయిన ప్రజా నాయకుడని కొనియాడారు. గత 2016 సంవత్సరం నుంచే ఆయన రెండు భుజాల తీవ్ర నొప్పులతో బాధపడుతున్నప్పటికీ, ఆ బాధను ఏనాడూ బయటపెట్టకుండా ప్రజాక్షేత్రంలోనే ఉన్నారని గుర్తుచేశారు. సొంత ఆరోగ్యాన్ని సైతం పక్కనబెట్టి, రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు చేశారని కొనియాడారు. కూటమి విజయ శిల్పి.. అభివృద్ధి పథంలో రాష్ట్రం: రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికేందుకు పవన్ కళ్యాణ్ తీసుకున్న చొరవ, వ్యూహాత్మక అడుగులే నేడు కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు మూలస్తంభాలని ప్రవీణ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో సాధించిన ఘన విజయంతో సరిపెట్టుకోకుండా, అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లడంలో డిప్యూటీ సీఎం కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా గ్రామాల రూపురేఖలు మారుస్తున్న తరుణంలో ఆయనకు భుజం నొప్పి తీవ్రం కావడం బాధాకరమన్నారు.విజయవంతంగా సర్జరీ.. అమ్మవారి ఆశీస్సులు మెండు: ఇటీవల భుజం నొప్పి భరించలేనంతగా బిమారడంతో వైద్యుల సూచన మేరకు పవన్ కళ్యాణ్‌కు కుడి



భుజానికి 'రోటేటర్ కఫ్' శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయిందని ప్రవీణ్ తెలిపారు. ఆయన త్వరగా కోలుకుని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టాలని ఆ పోలేరమ్మ తల్లిని ప్రార్థించినట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ లాంటి నిస్వార్థ నాయకుడికి ప్రజల దీవెనలు, దైవ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. 'జై జనసేన', 'సీఎం పవన్ కళ్యాణ్ వర్ధిల్లాలి' అంటూ చేసిన నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.
12

# గుమ్మిలేరు గ్రామ దేవత ఉరదాలమ్మ దండు గంగమ్మలకు ఆషాడ సారె సమర్పణ

**- శాకంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు**




ప్రజాదివాస్
గుమ్మిలేరు గ్రామ దేవత ఉరదాలమ్మ, దండు గంగమ్మ అమ్మవారికి గ్రామ ఆడపడుచులు ఆదివారం ఆషాడసారె సమర్పించారు. అమ్మవారిని వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. గ్రామంలోని ఆడపడుచులు అంతా స్వయంగా తయారు చేసిన 108 రకాల స్వీట్లు, పసుపు, కుంకుమ, గాజులు, చీర సారెలతో గ్రామం అంతా బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో అమ్మవారికి ఈ విధంగా సారె సమర్పించడం ఆనవాయితీగా ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఈదల వీర్రాజు, గుణ్ణం బొండు బాబు, రెడ్డి అబ్బులు చౌదరి, రెడ్డి దుర్గాప్రసాద్, గ్రామ పెద్దలు గుణ్ణం వెంకటేష్, నామాల రాజశేఖర్, ముత్యాల వీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# భారత్ సరికొత్త అడుగు.. 'విక్రమ్-1' విజయంపై పవన్ పోస్ట్..

ముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1 (' ప్రయోగం విజయవంతమైంది. దీనిపై ఏపీ పముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. టీమ్‌ను అభినందిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. శ్రీహరికోట నుంచి జరిగిన ఈ చరిత్రాత్మక ప్రయోగం దేశ అంతరిక్ష రంగంలో ఒక మైలురాయి అని పేర్కొన్నారు."ఈ రోజు భారతదేశం సరికొత్త చరిత్ర సృష్టించింది. తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగం మన దేశానికే గర్వకారణం. సాంకేతికతకు, సృజనాత్మకతకు మోదీ ప్రాధాన్యమిస్తారని ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌తో మరోసారి నిరూపితమైంది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఈ ప్రయోగంతో భారతీయులందరికీ ఒక శక్తిమంతమైన సందేశాన్ని పంపారు. ఈ విజయం రాబోయే తరాలు పెద్ద కలలు కనడానికి, భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి స్ఫూర్తినివ్వాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

# ఆమె విజయానికి నిబద్ధతే కారణం.. రష్మికపై బృందా మాస్టర్ ప్రశంసలు




అగ్ర నటి రష్మిక పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసలు కురిపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతోన్న తాజా చిత్రం 'మైసా'. ఇందులో బృందా ఒక సాంగ్ కోసం పని చేశారు. ఆ పాట షూటింగ్ సమయంలో రష్మిక కష్టాన్ని కొనియాడుతూ ఆమె ఇన్‌స్టాలో ఇటీవల ఒక పోస్ట్ పెట్టారు. " 'మైసా'లో ఒక సాంగ్‌కు పని చేయడం సంతోషంగా ఉంది. ఆ పాట కోసం రష్మిక చేసిన సాధన నిజంగా అద్భుతం. చిత్రపరిశ్రమలో ఇంత శ్రమపడే, క్రమశిక్షణ, పట్టుదల ఉన్న హీరోయిన్‌ని చూడడం ఇదే తొలిసారి. నేను ఏ కరెక్షన్ ఇచ్చినా, రష్మిక నవ్వుతూ సరిదిద్దుకుంటారు. షూటింగ్‌లో ఎప్పుడూ ఏకాగ్రతతో ఉంటారు. ఆమె సాధిస్తున్న విజయాలకు తన నిబద్ధతే కారణం. ఆ కష్టాన్ని ప్రేక్షకులు తప్పకుండా గుర్తిస్తారు. మైసాలో రష్మిక సృష్టించిన మ్యాజిక్‌ను ప్రపంచం చూడడం కోసం నేను ఎదురుచూస్తున్నాను " అని బృందా రాసుకొచ్చారు. నేడే జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన ఈ సినిమా కథ ఆదివాసీ ప్రాంతాల నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమా కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో కూడిన స్టంట్స్ చేసిన నటి.. ఇటీవల అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. ఈ మూవీలో తారక్ పొన్నప్ప కీలక పాత్రలో పోషిస్తున్నారు. ఇక రష్మిక తదుపరి ఆమె భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి'లో కనిపించనున్నారు.



## తెలుగులో ఉన్న ఐక్యత అక్కడ లేదు


వృత్తిపరంగా తన ఎదుగుదల తెలుగు చిత్రసీమలోనే జరిగిందని అంటోంది అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. బాలీవుడ్ కంటే తెలుగు చిత్రపరిశ్రమలో ఐక్యత, పరస్పర సహకారం ఎక్కువగా ఉంటాయని చెప్తోంది. పలు హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ భామ. ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా గడుపుతోన్న రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్ పరిశ్రమల మధ్య తేడాల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "టాలీవుడ్‌లో ఒకరి సినిమాల్ని మరొకరు ప్రచారం చేస్తూ.. బహిరంగంగా మద్దతు ఇస్తుంటారు. అక్కడ బలమైన పోటీ ఉన్నప్పటికీ ఎలాంటి సంకోచం లేకుండా ఇతర నటీనటుల విజయాలను మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారు. కానీ బాలీవుడ్‌లో పరిస్థితులు ఇలా లేవు. ఇక్కడ సినీతారల మధ్య ఉన్న అభద్రతా భావం ఒకరికొకరు మద్దతు ఇచ్చుకోకుండా అడ్డుకుంటుంది. ముంబయిలో ప్రతికూల ప్రచారం సర్వసాధారణమైపోయింది. దానిని తొలగిస్తే బాలీవుడ్ తిరిగి గాడిలో పడుతుంది. అందరూ ఏకతాటిపై నిలిస్తేనే అది మరింత బలమైన పరిశ్రమగా మారుతుంద"ని అంది రకుల్.

# తెలుగు చిత్రాలకు జాతీయ అవార్డుల పంట.. ఈ నాలుగు చిత్రాలకు 8 పురస్కారాలు




న్యూదిల్లీ: 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదు వంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్' . ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా (సంభాషణలు) జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2' . ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత (ఒరిజినల్) కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# 'వారణాసి' సర్‌ప్రైజ్.. ప్రియాంక లుక్ రిలీజ్



మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'. ఇందులో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు.ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.




# వాస్తవ సంఘటనలతో 'ది ఇండియా స్టోరీ'.. ట్రైలర్ చూశారా?

కథానాయిక కాజల్ కీలక పాత్రలో చెట్టన్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'ది ఇండియా స్టోరీ' శ్రేయాస్ తల్పాడే త్రిష శారద, మురళీశర్మ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ట్రైలర్ విడుదలైంది. మన వంటింట్లో వాడే నిత్యావసర సరుకుల నుంచి పిల్లలు తాగే పాల వరకూ ప్రతిదీ కల్తీనే. ఇప్పుడిదే అంశాన్ని 'ది ఇండియా స్టోరీ' ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పురుగు మందులను వినియోగించడం వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయి? కల్తీ ఆహార సమస్య ఎంత మంది ప్రాణాలను బలితీసుకుంటుందనే అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. కాజల్ ఇందులో న్యాయవాదిగా కనిపించనున్నారు.